# న్యాయ నిర్ణయం

[సమాజంలో స్త్రీ చాలా హీనంగా చూడబడుతున్న రోజులవి. వానలు కురవక పోతే స్త్రీలు నీతితప్పి వ్యవహరించారని భావించబడిన కాలమది ధర్మనిర్వహణ బాధ్యతంతా మహిళలదేనన్న ధర్మం సమాజంలో విశేషంగా అమలులో వుండడం చూడలేక చార్వాకఋషి సతీసమేతంగా దేశం చూడడానికి బయలుదేరి ఒకనాటి సాయంకాలం ఒక అడవి చేరుకొంటాడు ]

చార్వాకుడు: దేవీ...

చారిణి. దూరాన ఏదో కలకలం

చార్వా అవును ఇది అడవి కాని జనపదం కాదు జనపదంలోవుండే ప్రశాంత వాతావరణం .

చారిణి అడవిలోకూడా బాధలుంటవా?

చార్వా. బాధలు అడవిలో లేవు మన హృదయాలలో, మన ఆలోచనలలో బాధలున్నాయి

చారి: మన ఆలోచనలు ఈ బాధలకు కారణాలా? అంటే .

చార్వాకుడు ఆలోచించే తీరునుబట్టే మన బాధ లుంటవి

చారి అమ్మయ్యో. సింహగర్జన పొద్దు వాటారిపోతున్నది

చార్వా అవును. భయపడవలసిన సంగతే బోయలు మృగరాజును తరుముకు వస్తున్నారు అదిగో ఆ కనిపించే వెలుగే ఈ బోయల నివాసమనుకొంటాను ఈ ప్రమాదం తప్పితే ఈ రాత్రి అక్కడ గడుపుదాం

[మళ్ళీ సింహగర్జనలు, డప్పులమోత బోయలు అటూ యిటూ పరుగెత్తుతున్న కలకలం.]

చార్వా. సింహమిటే వస్తున్నది చారిణీ ఆ చెట్టెక్కుదాం పద మృగరాజు వేట చూద్దాం

బోయనాయకుడు. ఇంతకూ సింగ మేడ పొంచివుండాది?

బోయలు ఒక్క సింగమే కాదు దొరా సింగికూడా అల్లదిగో ఆ పొదలో పొంచి వుండాది

బోయనా: ఏందీ రెండా? ..

వృద్ధబోయ. ఒక్క మనవి దొరా.

బోయనా (ముందుకు పోబోయి కొంచె మాగి) ఏందీ తొరగా సెప్పు

వృద్ధబోయ మరేం లేదు దొరా. ముందర సింగినెయ్యాల లేకుంటే

బోయనా అట్లనే, ఇదిగో పోతుండా ఆ పొగాకొడ అందరూ కాయండి. ఈ దెబ్బతో నేనో సింగో తేలాలి

[బోయలు పరుగున పోయి పొదను చుట్టుముట్టగ సవ్వడి సింగి భూమ్యాకాశాలు బద్దలయ్యేట్టు గర్జిస్తుంది నాయకుడు బల్లెం విసరగా సింగి పెద్దపెట్టున గర్జిస్తూ నేల గూలుతుంది ఆతరువాత బోయలు కేసరిని చంపుతారు ]

## ఎ. యస్. అవధాని

బోయనాయకుడు అబ్బ ఎన్ని తిప్పలు పెట్టింది? పొద్దుటాలనుంచి తిప్పి తిప్పి . అబ్బో చాలా పెద్దమెకరాజు కాళికమ్మోరికి పెద్దసంబరం చెయ్యాల

వృద్ధబోయ దొరా యారో జడలాళ్లు ఆ చెట్టుమీదుండారు

మరోబోయ జడలోళ్ళా? మంత్రాలోళ్ళా?

(అంతలో చార్వాకుడు సతీసమేతంగా చెట్టు దిగి వస్తాడు )

బోయనా నమస్కారం దొరా

(మిగతా బోయలు కూడా నమస్కరిస్తారు )

చార్వా లేవండి నాయనలారా నమస్కారాలెందుకూ? నేనూ మీవంటివాణ్ణే లేవండి

బోయనా ఏందీ మావంటివాళ్లా . కానే కాదు క్షమించాలి క్షమించానంటేనే లేస్తాం

చార్వా లేవండి నాయనలారా? ఇందులో క్షమించవలసిందేమీ లేదు నేనూ మీవంటివాణ్ణే దేశం చూద్దామని ఈయమ్మను వెంట పెట్టుకొని బయల్దేరా.

బోయనా. ఈ రేతిరికి మా పల్లెలో పూరి బియ్యం పుట్టతేనె అరగించాలె అమోచ సంబరం చూడాలె

చారా ఈరాత్రికి మీ పల్లెలో నే వుంటాం పదండి నాయనా ..

## 2

[మర్నాటి వుదయం]

చారిణి ఆస్తికంలో నమ్మకం లేకపోయినా యీ స్నాన సంధ్యాగులు తపోనిష్ఠా తప్పవా?

చార్వా స్నానం ఆరోగ్యదాయకం తపోనిష్ఠ అంటే మనోనిగ్రహం; ఆత్మసంయమనం అంటే ఆలోచనలను, మేధాశక్తిని మనస్సును ఒక దోవన నడిపించడానికుపకరించేదన్న మాట

చారిణి దేవుడే నేవాడు గాని, ఈశ్వర శక్తి అనేది గాని లేనప్పుడు ఈ ఆత్మసంయమనం, ఆచారం, నిష్ప్రయోజనం కావా?

చార్వా ఆత్మసంయమనం కొరకు, మానవులను మానవులుగా తయారుచెయ్యడానికే దైవత్వమేర్పడింది ఆరోగ్యం గావుంటుంది స్నానం చెయ్యమంటే మానవులు వినరని స్నానంచేస్తే దేవతలకు సంతృప్తి కలుగుతుందన్నారు పైగా స్నానసమయంలో కొందరు దేవతలకు అర్ఘ్యం విడమన్నారు

చారి మీ రెంత చెప్పినా యీ కర్మభూమినుంచి అంత సులభంగా దైవత్వం వైదొలగదు.

చార్వా. ఆ విషయం గురించి నేను బాధపడడం లేదు

(అంతలో బయట నేదో కలకలం బోయదొర లోనికి వస్తాడు )

బోయదొర నమస్కారం దొరా

చార్వా విశేషాలు ఏమిటి నాయనా. అటు చూడు వాళ్ళందరు ఇంత పెందలకడనే ఎక్కడికే అంత హడావుడిగా వెళుతున్నారు

బోయదొర కాళికమ్మోరి గుడికాడ పంచాయితీ దొరా మీరుకూడా ఓ పంచాయితీ పెద్దగా వుండాలె

చార్వా పంచాయితీ తీర్పా? ఏ విషయం గురించి? గ్రామపెద్దలు లేరా? గ్రామ పౌరోహితులూ, గురువులూ లేరా?

బోయనా ఆ అందరుండారు. మీరు మాత్రం మావూరు మనుషు లా? మా పెద్దలందరికీ తెల్సిందిలే మీరు చార్వాక మహర్షులంట ధర్మశాస్త్రం బాగా చదివినోరంట మీరు రాక తప్పదు మీకోసమే వచ్చా

చార్వా మరి మీ పంచాయతీకి ఈమె కూడా రావచ్చా? ఈమె లేనిది నే నెక్కడికీ రాను

బోయనా ఓ అట్లనే తీసుకురా.

చార్వా: మరి విచారణ ఏ విషయం గురించి?

బోయవా: మావూళ్లో రాసింటోరి రతనాలు రాజుగారితో యుద్ధాని కెళ్లాడు. అయిదేండ్లవుతుందాగ. ఆడి ఇల్లాలు ఇంటికాడ దోవ తప్పిందట దొరా.

చార్వా: నేనే చిక్కానే.....అయితే నిన్న పేటలో ఆడ సింహాన్ని ముందరెందుకు చంపారు.

బోయవా: అదో సిటకా దొరా. కోనలో సింగీ సింగమూ కల్సుంటే ముందర సింగిని చంపాల. లేకుంటే ముందర సింగాన్నేస్తే సింగి ఆగ పగైనంతా మటుమాయం చేసేందన్నమాటే. సింగికంతకోపం దొరా. ఆడజాతిలోనే అంత ఉక్రోషం వుంటాది. ఇక పదండి దొరా.

[కాళికాలయ ప్రాంగణం. చాలామంది కూర్చొని వుంటారు. ఎత్తైన అరుగువంటి రాతిమీద గ్రామపెద్ద కూర్చొని వుంటాడు. ఓ ప్రక్కన ఓ ఆడమనిషీ మరో ప్రక్కన ఒక వీర యువకుడూ నుంచొనివుంటారు.]

గ్రామపెద్ద: ఇక విచారణ ప్రారంభించవచ్చా?

గ్రామస్థులు: సిత్తం...సిత్తం...కానివ్వండి.

గ్రామపెద్ద: రత్నాలు భార్య రాగిణి అనే యువతి సభకు వచ్చిందా?

గ్రామసేవకుడు: వచ్చింది దొరా.

గ్రామపెద్ద: రత్నాలు సభకు వచ్చాడా?

గ్రామసేవకుడు: సిత్తం దొరా వచ్చినాడు.

గ్రామపెద్ద: రత్నాలూ?

రత్నాలు: పెద్దలకు నమస్కారాలు.

గ్రామపెద్ద: రాగిణి నీ భార్యే... అవునా?

రత్నాలు: అవును.

గ్రామపెద్ద: నువ్వు యుద్ధంలోకి వెళ్ళి అయిదేండ్లయిందికదూ?

రత్నాలు: అవును.

గ్రామపెద్ద: ఈలోగా ఒక్కసారికూడా నువ్వు ఇంటికి తిరిగిరాలేదు.

రత్నాలు: నిన్ననే వచ్చాను.

గ్రామపెద్ద: నీభార్య ఈరాగిణి ఇప్పుడు గర్భవతి అవునా?

రత్నాలు: అవును...చాలా సిగ్గుచేటు.

గ్రామపెద్ద: ఈమె...ఈరాగిణి నువ్వు లేనప్పుడు పరపురుషుని కలిసి నీతి తప్పింది. అందుచేత కులట అయింది. పరంపరాగత ధర్మం ప్రకారం ఈమెకు మరణశిక్ష విధించాలి. ఇది నీకు సమ్మతమేనా?

రత్నాలు: పెద్దల చిత్తం.

గ్రామపెద్ద: నువ్వు వెళ్ళి యథాస్థానంలో వుండు. పిలిచినప్పుడు తిరిగి రావాలి. (మీసాలు సవరించుకొని) రాగిణీ.

రాగిణి: చిత్తం దేవా.

గ్రామపెద్ద: రత్నాలు నిన్ను అగ్నిసాక్షిగా వివాహమాడాడుగదూ?

రాగిణి: అవును దేవా.

గ్రామపెద్ద: అతడింటలేని సమయాన నువ్వు మరోపురుషుని చేరి కామవాంఛ తీర్చుకొన్నావుకదూ?

రాగిణి: (భయంతో వణుకుతూ) అవును.


ప్రపంచమంతటా సౌందర్యవతులు అనుసరించిన
ఈపద్ధతిని నేడే అనుసరించి

# మీ సౌందర్యమును రక్షించుకొనుడు




వడగాడ్పులు మరియు తీక్ష్ణమగు ఎండ మీ చర్మమునకు అపాయకరము. మీ ముఖమును నవనవగా, తేజోవంతంగా, మనోహరంగా ఉంచుటకు దానిని పాండ్స్ వ్యానిషింగ్ క్రీముతో రక్షించండి.

తేలికగా మంచువలెనుండు యీ క్రీమును చర్మముపై రాయగానే అది అదృశ్యమైపోతుంది . . . కాని రోజంతయు మీ సౌందర్యమును రక్షించుతునే యుంటుంది. దీనిని రాసినతరువాత పౌడరును రాస్తే అది చక్కగా అంటియుంటుంది కూడా।

పాండ్స వ్యానిషింగ్ క్రీమును నేడే వాడుడు . . . మరియు ప్రతిరోజూ

## పాండ్స్
వ్యానిషింగ్ క్రీమ్

ప్రతి రాత్రి పాండ్స్ కోల్డ్ క్రీముతో మీ చర్మమును శుభ్రపరచి పోషించుడు . . మీ ముఖము మృదువుగా, నున్నగా, రమ్యంగా ఉంటుంది. అసలు పాండ్స్ క్రీములనే గమనించి కొనుడు.

P. 8746

గ్రామపెద్ద: ఇది ధర్మవిరుద్ధమని నీకు తెలుసా?

రాగిణి............

గ్రామపెద్ద: ఇది న్యాయ విచారణ. ధర్మం ధర్మమే. చేసినతప్పు ఒప్పుకోవాలి. ఆ తరువాత శిక్ష అనుభవించాలి. రాగిణీ చేసింది తప్పని అంగీకరించు.

రాగిణి :.... .....

గ్రామపెద్ద: రాగిణి చేసింది తప్పుకాదని ఆమె తరఫున వాదించేవా రెవరైనా వున్నారా?

గ్రామస్థులు : అట్టి యెవరూ లేరు. నీతి తప్పిన ఆడదాన్ని క్షమిస్తే ఇక ప్రపంచం ఏమి కావాలి?

గ్రామపెద్ద: రాగిణి తరఫున వాదించేవా రెవరూ లేరు. ఆమె చేసింది తప్పని మామూలు జనానికి కూడా తెలుసు.

చార్వా: ఆ... తెలుసు. మీ వంటి విజ్ఞానవేత్తలు అన్యాయం చేస్తారా?

గ్రామపెద్ద: ఆ...ఎవరూ...చార్వాకుడవా! అవును...ఆడదాన్ని వెంటబెట్టుకొని సభకురాగల సాహసం మరెవరికుంటుంది. ఇంతకూ నువ్వనేదేమిటి?

చార్వా: రాగిణి చేసిన తప్పు నిర్ణయం కాలేదు.

గ్రామపెద్ద: తప్పు చేసినట్లు రాగిణి అంగీకరించింది.

చార్వా : ఏదీ నేను వినలేదే?

గ్రామపెద్ద: చేసిన సిగ్గుచేటు పనికి తోడు నోటిమీదుగా చెప్పుకోనడం కూడానా?

చార్వా: అదే నిర్ణయం కాలేదు. ఆమె చేసింది సిగ్గుచేటు పని కాదంటున్నాను. నవయవ్వనంలో వుండే యువతి విరహదశలో చేసే పనే రాగిణి చేసింది. భర్తరాకకోసం ఎదురు చూచిచూచి ఇంద్రియాలు స్వాధీనం తప్పడంవల్లనే ఆమె నీతి తప్పింది. ఈతప్పు చెయ్యకుండా వుండడం అందరికి సాధ్యమైన సంగతి కాదు. ఎవరో కొందరు మాత్రమే ఆచరణలో పెట్టగల ధర్మప్రమాణాలతో శీలాన్ని పరీక్షించి శిక్ష విధించరాదు. పైగా రాగిణి చేసిన పనివల్ల ఆమెకు తాత్కాలికంగానే అయినా కొంత ఆనందం కలిగింది. మానవునికి ఆనందం కలిగించే పనేదీ నేరం కాదు. అవినీతి అంతకన్నా కాదు. రాగిణీ......నువ్వు చేసింది తప్పని బాధపడుతున్నావా?

రాగిణి : లేదు.

గ్రామపెద్ద: ఏమిటే...భర్త వూళ్ళో లేని సమయాన మరో మగవాణ్ణి చేరి సుఖించటం తప్పుకాదా? రాగిణీ...నువ్వు ఎవరి ఎదుట మాట్లాడుతున్నావో తెలుసా? నాస్తికుడైన యీ చార్వాకుని తర్కంలో పడి ఇంతమంది నిర్ణయించిన పరంపరాగత ధర్మాన్ని ధిక్కరించితివా, నీకిక పుట్టగతు లుండవు. చేసిన తప్పు నంగీకరించని నేరానికి నీ కిప్పుడే మరణశిక్ష విధించకతప్పదు. కాపాలీ...

రత్నాలు : ఆర్యా...

గ్రామపెద్ద: నోరు ముయ్యి.

(కాపాలి కత్తి నూరుతున్న శబ్దం. సభలో కలకలం.)

చార్వా : సభికులారా, పెద్దలారా! దోవన పోయే నన్ను పోనివ్వక పంచాయతీకి పిలిచారు కనుక చెబుతున్నా. నామాట కూడా కొంచెం వినండి. రాగిణి ఇరువదేండ్ల యువతి. సౌందర్యవతి, ఆరోగ్యవతి. కాపరానికి వొచ్చిన ముద్దు ముచ్చటలు తీరకముందే రత్నాలు అనే ఈ యువకుడు రాజాజ్ఞ ననుసరించి యుద్ధంలోకి వెళ్ళాడు. రాగిణి వివాహిత. దాంపత్య జీవనంలో అప్పుడే అడుగు పెట్టిన యువతి. ఈసంగతి, ఆమెయింటికి రత్నాలు లేనప్పుడు వెళ్ళినవారందరికీ తెలుసు. అలా వెళ్లినవారిలో ఎవరో ఒకరు రాగిణిని కామించారు. ఈ యువతి ఆ కోరికను కాదనగలిగిన స్థితిలో అప్పుడు లేదు. ఆ దురాగతానికి సాయపడినవా డెవడో మనకు తెలియదు. కనుక రాగిణి ఒక్కతెవల్లనే ఈ నేరం జరగలేదు. ధర్మోల్లంఘనమంటూ జరిగితే అది ఈమె ఒక్కతెవల్లనే జరగలేదు. కనుక నేరస్థులిద్దరు. మనం ఒక్కర్ని మాత్రమే శిక్షించడం న్యాయమా?

రాజప్రతినిధి: చార్వాకా! నువ్వు సకల విద్యా పారంగతుడవు. ధర్మవిప్లవానికి కంకణం కట్టావు. కాని, ఈవిధంగా గృహిణులు నీతి తప్పి సంచరిస్తే గృహస్థ జీవితమేమవుతుంది? స్త్రీలు నీతి తప్పితే వర్ణసంకరం, వర్ణసాంకర్యంవల్ల సర్వనాశనం...

చార్వా : అవును. మీరు చెప్పిందినిజమే. కాదనను. కాని, వర్ణ సాంకర్యం అనేది ఒక్క రాగిణివల్లనే జరిగిందా?

గ్రామపెద్ద: రాగిణీ...నిన్ను కామించిన ఆ పురుషు డెవరు?

రాగిణి : .........

చార్వా : ఎంతో బలీయమైన కారణం వుంటేనేగాని ఒక స్త్రీ సాధారణంగా శీలం చెడగొట్టుకోదు. అలా చెడగొట్టుకోనడమే సిగ్గుమాలినపని. కాగా ఆమెను పదిమందిలో నిలబెట్టి నువ్వు ఎవరిపొందు అనుభవించావో చెప్పమనడంకంటె బాధాకరమైన శిక్ష లేదు. సభాసదులారా?...మానవుని జీవితంలో పొరపాట్లు అనేకం జరుగుతూంటాయి. వివేకియైన మానవుడు ఈ పొరపాట్లనుంచి తప్పించుకోనడానికే మతం, ధర్మం, ఆచార సంప్రదాయాలు ఏర్పరచుకొన్నాడు. కాలానుగతంగా మానవ సముద్ధరణ కేర్పడిన ధర్మం మారాలి. దేశకాల పరిస్థితులనుబట్టి ధర్మసూక్ష్మత నిర్ణయించాలి. గృహధర్మం నిర్వచించబడిన రోజులలో భార్యాభర్తలు ఒండొరుల నెడబాసి అయిదేండ్లు నివసించే అవకాశం వుందని వూహించారా? ఏమైనా మానవ సముద్ధారణ కేర్పడిన ధర్మం కఠినశాసనమై ఒక చిన్న తప్పుకు మరణశిక్షలాంటి శిక్షలను విధించడం శ్రేయస్కరం కాదు. ఈ రత్నాలు ఇంతవరకు నీతి తప్పి వ్యవహరించలేదని చెప్పగలడా? చెప్పలేడు. యుద్ధంకారణంగా అనేక దేశాలలో తిరిగాడు. అప్పుడు ఏదో నేరం చేసివుంటాడు. ఇది మానవుని ప్రకృతికి సంబంధించిన విషయం. అది అరిషడ్వర్గాలకు సంబంధించిన సమస్య. దీన్ని నిలవదీసి త్రాసులో తూచడం సాధ్యమైనపని కాదు.

రాజప్రతినిధి: అయ్యా చార్వాకమహర్షీ! మీరు అనవసర ప్రసంగం చేస్తున్నారు. తప్పుతప్పే. ఎవరు తప్పుచేసినా శిక్షించవలసిందే.

గ్రామపెద్ద: చార్వాకుని వితండవాదాన్ని నేను గుర్తించటం లేదు. ధర్మం స్త్రీలలో వున్నది. స్త్రీలే ధర్మరక్షకులు. పురుషుడు నీతితప్పి వ్యవహరించినా స్త్రీ అలా చెయ్యరాదు. భార్య చనిపోతే పురుషుడు మరో స్త్రీని వివాహమాడతాడు. కాని స్త్రీ అలా చెయ్యరాదు. ఇదే ధర్మం. కనుక రాగిణికి మరణశిక్ష విధిస్తున్నాను. కాపాలీ...రాగిణిని కొనిపోయి...

చార్వాకుడు : ఇది కేవలం అజ్ఞానం.

గ్రామపురోహితుడు : చార్వాకా! ఆ ధర్మప్రచారం కట్టిపెట్టు. నువ్వెంత ఋషివైనా నిరీశ్వరవాదం పనికిరాదు. రాగిణికి మరణశిక్ష విధించవలసిందే.

ఒక వృద్ధవనిత : కాపాలీ...ఆగు. పెద్దలారా, సభికులారా నా మాటకూడా కొంచెం వినండి.

గ్రామపెద్ద : ఎవరు నువ్వు?

వృద్ధవనిత : నే నెవరో వీళ్లందరికీ తెలుసు, ఒకవేళ వారికి తెలియకపోయినా నీకు తప్పకుండా తెలుసు.

గ్రామపెద్ద : ఇది న్యాయనిర్ణయసభ.

స్త్రీలు ఇక్కడికి రారాదు. నువ్వు ఎందుకు వచ్చావు?

వృద్ధవనిత: చార్వాకులవారిని చూడడానికి. రాగిణి నేరం చెయ్యలేదని రుజువు చెయ్యడానికి వచ్చాను.


రాజ ప్రతినిధి: అబ్బో... చాలాదాక వున్నదే? చార్వాకు డంతటివాడు వాదించలేక తోకముడుచుకొన్నాడు. ఇక నువ్వా రాగిణి తరఫున వాదించేది.

వృద్ధవనిత: నేను వాదించడానికి రాలేదు. వాదనవల్ల యీ సమస్య పరిష్కారం కాదు. న్యాయం నిర్ణయించడానికే వచ్చాను. సభాసదులారా! నేను చెప్పబోయే విషయాలు శ్రద్ధగా వినండి. ఇది ఈనాటి విషయం కాదు. అయినా నేను చెప్పవలసివచ్చింది. మీరు వినక తప్పదు. అప్పుడే ధర్మనిర్ణయం జరుగుతుంది. ఇప్పుడు నా వయస్సు తొంభై. పదిహేనేండ్ల ప్రాయంలో నేను కొంతమంది చెలికత్తెలతో కాళికాలయంలోకి ఆడుకోబోయాను. ఆనాడు విజయదశమి. ఆడి పాడి, అలసిపోయాం. నా చెలికత్తెలు నేనూ కాళికాలయం వెనుకనున్న సరోవనంలో విశ్రమించాం. ఆవేళ కాళీమాత కొలుపు ముమ్మరంగా జరుగుతోంది. మా వెంట పెద్దవాళ్లెవరూ లేరు. ఆ సరోవనంలో విశ్రమించడం మటుకే నాకు తెలుసు. ఆ తరువాత నా చెలికత్తెలు ఎప్పుడు లేచివెళ్ళారో నాకు తెలియనే తెలియదు. నిద్ర లేచేసరికి ఇద్దరు కాముంధుల బాహువులలో నేనున్నాను. చాలా భయం వేసింది. ఏడ్చాను. బ్రతిమాలాను. కాని అన్నీ వ్యర్థమైనాయి. వాళ్ళు నా శీలాన్ని అపహరించారు. ఏడుస్తూ ఇంటికి వెళ్ళి ఈ సంగతి మా తండ్రికి చెప్పాను. ఆ రోజులలో మా తండ్రిఅంటే యీ వూరంతటికీ హడలు. ఆయన తోక తొక్కిన తాచులాగా ఆ యిద్దరిండ్లమీదికి వెళ్ళి నానా దుర్భాషలాడి చంపుతానని భయపెట్టాడు. వారిలో ఒకడు నన్ను పెండ్లాడాడు. రెండవ దుర్మార్గుడే యీ గ్రామపెద్ద. మానాయనకు భయపడి ఆయన బ్రతికున్నంత కాలం యీ వూరునుంచి పారిపోయినాడు. ఈనాడు తగుదునమ్మా అని ధర్మం చెప్పవస్తున్నాడు. ఈ దుర్మార్గుడు ఎంతమంది కన్యల శీలం అపహరించాడో నాకు తెలుసు. కాని అవన్నీ ఇప్పుడు నేను చెప్పను. కాపాలీ... కత్తి అవతల పారవెయ్యి. లేదా ముందు నా తల నరికి ఆతరువాత రాగిణి తల తెగవెయ్యి.

(సభలో కలకలం. గ్రామపెద్ద తన అనుచరులతో లేచిపోవడానికి ప్రయత్నించగా కొందరు పట్టుకొంటారు.)

రాజ ప్రతినిధి: గ్రామ మాతా నమస్కారం. నువ్వు చెప్పిందే నిజం... ధర్మం. తను ఆచరించలేని ధర్మం ఇతరులకు చెప్పిన గ్రామపెద్ద శిక్షాపాత్రుడు. రాగిణి తుంతవ్యరాలు. రత్నాలు యథాపూర్వకంగా

(56-వ పేజీ చూడండి)



## బియ్యపు బాన

మొదలుపెట్టాడు. అడుక్కున్నాడు. వేడుకున్నాడు.

ప్రొద్దు తెమ్మని కంగారుగా అరచింది సుబ్బి. ముసలి నరసయ్య పోయి తెచ్చియిచ్చాడు. దాంతో యిద్దరూ కలిసి దొంగ కాళ్లు గట్టిగా కట్టిపారేశారు.

"వెళ్ళు వెళ్ళు మామా! పోయి ఎవరినైనా పిల్చుకురా" అన్నది సుబ్బి.

"సొమ్మున్నకోటు ఎందుకు చెప్పావు మొదట" అన్నాడు నరసయ్య. అతనికి అసలే పిరికి స్వభావం.

"ఏకేం తెలియదు! అసలు మన దగ్గర ఎక్కడిదీ సొమ్ము. ఇప్పుడేమైనా ప్రాణమేమా అందులో! ఒక వేళ దొంగకేమయినా కొంచెం [illegible] "చ్చు" అన్నది సుబ్బి.

బయట పాళ్ళి నక్కలు అరుస్తున్నాయి. కాని ఇప్పుడు ఆమె భయపడటంలేదు. తను సబలనని సంతోషిస్తోంది. బయటకు వెళ్లిన మామ నలుగురినీ పిలుచుకువస్తాడు. అందరూ చేరి దొంగను బయటకు లాగి, పంచదారమిల్లుకు పంపడానికి కూడా ఎముకల్లేకుండా విరగ తన్నటమే యిక తరువాయి. ★

నపుంసక తైలం

[illegible] బలహీనత చెంది చిక్కిపోయిన [illegible] పూర్తి సౌఖ్యమును పొందుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన సాధనము. 1 సీసా రూ 10/-లు. పో. ఖ. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
[illegible], సికిందరాబాదు-దక్కన్

## ★ న్యాయ నిర్ణయం ★

(15-వ పేజీ తరువాయి)

ఆమెను గ్రహించి గృహజీవితం సాగించాలి. కాపాలీ......రాగిణిని వదిలిపెట్టు. కంచే చేను మేస్తే ఇక చేసేదేమిటి? గ్రామ పెద్దను బంధించు.

గ్రామపురోహితుడు: అదే మంచిపని. ధర్మం నడిపించవలసినవారికి ముందర ధర్మ నిర్వహణలో శిక్షణ ఇవ్వాలి.

[రత్నాలు వెళ్ళి రాగిణి చెయ్యి పట్టుకొని సభ ఎదుటకు తీసుకు వస్తాడు]

రత్నాలు: సభా సదులారా! నమస్కృతులు. ఈ వృద్ధమాతవల్ల మేము రక్షించబడ్డాము. మీ అందరికీ మేము సదా కృతజ్ఞులం. మాతృదేవీ ఇవే మా నమస్కారాలు.

వృద్ధమాత: రత్నాలూ రాగిణిని క్షమించి ఆదరించు. రాగిణీ ఇకముందు ఇటే తప్పు చెయ్యకు.

చార్వాకుడు: ఈనాటి యీ అనుభవం వల్ల మీకు జ్ఞానోదయ మగుగాక. రాగిణి చేసింది పొరపాటు కాదని నామతం కాదు. ఆ పొరపాటు జరగకుండా మనమందరం చూడాలి. శిక్షాస్మృతిని చూపించి నీతిని, శీలాన్ని ప్రజలకు అలవరచలేము. మన మేర్పాటు చేసుకొన్న ఆచార సంప్రదాయాలు మన అభివృద్ధికే ఆటంకం కారాదు. ఇక మేము వెళ్ళివస్తాం. గ్రామ పెద్దసంగతి ఈ సభవారి నిర్ణయానికి వదిలి వేస్తున్నాను.

గ్రామస్థులు: ఆయనను శిక్షించవలసిందే.

చార్వా: ఇక వారు సెలవిప్పించండి.

రాజప్రతినిధి: ఇంకా కొంతకాలం ఇక్కడుండి......

చార్వా: వుండి ప్రయోజనంలేదు. ఉంటే నావల్ల నువ్వుకూడా బాధపడవలసి వస్తుంది. మేము దేశాటనకు వెళ్లవలసిందే... వస్తాం మరి...రాగిణీ పద.

అందరూ: ధర్మం కదులుతోంది. సత్యానికి ప్రసవవేదన వచ్చింది. రానున్న కాలంలో సత్యం వుంటుందా? ధర్మం నిలబడుతుందా? ★

## మనిషిలో మనిషి

(35-వ పేజీ తరువాయి)

"ఈ లేఖ సంగతి పైకి వెల్లడించడం నా కిష్టంలేదు, తెలుసా?" అని యజమాని అన్నాడు.

"కూడదండీ! నాకు తెలుసు" అని గుమాస్తా ప్రత్యుత్తర మిచ్చాడు.

అట్టర్సను ఆరాత్రి ఒంటరిగా కూర్చున్న సమయంలో ఆ లేఖను భద్రంగా తన ఇనుపపెట్టెలో పెట్టి తాళం వేశాడు. అది మొదలుగా ఆ కాగితం అందులోనే దాగివుంది. "ఒక హంతకుని దస్తూరీలో హెన్రీ జెకిల్ దొంగఉత్తరం వ్రాయడమా! ఎంతమాట! ఎంతమాట!" అని తల్చుకునేసరికి అట్టర్సన్ ఒంట్లో రక్తం చల్లబడిపోయింది.

(ఇంకావుంది)

అమృతమువంటి

అనంగప్రభాయాకృతి

ఎందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనత చెందిన నరములకు శక్తినిచ్చి పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగల సంజీవి

30 మాత్రలు రు. 10. 15 మాత్రలు రు. 5

మదనమంజరి ఫార్మసీ

184, మైనాబజారు రోడ్డు. మద్రాసు 1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పాతబెజవాడ
రాజమండ్రి ఈశ్వరిదాస్ & కో మెయిన్ రోడ్డు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు.
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లు కావాలి

కుష్ఠు ★ బొల్లి

[illegible] మచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, కేటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డ్) "భాస్కరాశ్రమము" గోపాలపురం. (తూర్పుగోదావరి)

MONEY'S
MODEL LETTER - WRITER &
BUSINESS CORRESPONDENCE
224 Pages Price Rs. 1-8-0
Postage As. 10.
A. S. Money & Co., (AP)
14, Sambier Street, Madras-1.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras